# ఈద్గా వద్ద బందోబస్తు పరిశీలించిన అదనపు ఎస్పీ....

**మెదక్ మార్చ్ 20 (ప్రజా స్వరం)**

రంజాన్ పండుగను పురస్కరించుకుని మెదక్ పట్టణం నవాబ్‌పేట్ లోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈద్గా పరిసరాల్లో భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. జిల్లా కేంద్ర పరిధిలోని మసీదుల వద్ద పటిష్ఠ భద్రత కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ప్రధాన రహదారులు, చౌరస్తాల్లో ప్రత్యేక పోలీసు పికెట్స్ ఏర్పాటు చేసి, రద్దీ ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించినట్లు వివరించారు. పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.










## మత సామరస్యానికి ప్రతీక రంజాన్: బిఆర్ఎస్ నేత రామచంద్రం

**జగదేవ్ పూర్,మార్చి20, (ప్రజాస్వరం)**

జగదేవ్‌పూర్ మండలం గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రామచంద్రం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... "రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. పవిత్రమైన ఉపవాస దీక్షలతో అల్లాహ్ కృప అందరికీ కలగాలని, గ్రామంలోని ప్రజలందరూ సోదరభావంతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## ఈద్గా వద్ద పోలీసులు బాంబ్ స్కాడ్ తో తనిఖీలు... ఎసై గంగరాజు

**తూప్రాన్ మార్చ్ 20 (ప్రజా స్వరం )**

తూప్రాన్ పట్టణం లో రంజాన్ పండుగ సందర్భంగా, ప్రజల భద్రత బాంబ్ డిస్పాజల్ స్కాడ్ తనిఖీలు చేసినట్లు ఎసై గంగారాజు తెలిపారు ..... తూప్రాన్ పట్టణం లో రంజాన్ దృష్ట్యా శుక్రవారం రోజు తూప్రాన్ పట్టణంలోని ఈద్గా ప్రాంగణాన్ని పోలీసు సిబ్బంది మరియు బాంబ్ డిస్పోజల్ (BD) టీమ్‌తో కలిసి సమగ్రంగా తనిఖీ చేయడం జరిగిందిఅని ఎస్సై గంగారాజు అన్నారు తనిఖీ సమయంలో ఈద్గాహ్ పరిసర ప్రాంతాలను పూర్తిగా పరిశీలించి భద్రతా పరమైన చర్యలు తీసుకోవడం జరిగుతుంది అని . పండుగ రోజున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండేలా సంబంధిత సిబ్బందికి సూచనలు చేసిన ఎసై గంగారాజు పండుగను శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమాచారం అందించాలని ఎసై కోరారు

